ఇతి = అని, శ్రుతిః = శ్రుతి, హ = నిశ్చయముగా, బ్రవీతి = చెపుతోంది
యతః = ఏలయనగా, ముక్తేః = మోక్షమునకు, కర్మణః = కర్మ, అహేతుత్వం = కారణము కాదు అని స్ఫుటం = స్పష్టమగుచున్నది

→ కాబట్టి కర్మ వలన మోక్షం ఉండదు అది ఒకటి settle అయిపోయింది మీకు కావలసింది మోక్షం అయితే మట్టుకు అది కర్మ వల్ల రాదు. మాకు స్వర్గం కావాలి. అంటే మీరు దానికి తగ్గ కర్మ ఏదైనా చేసుకోవచ్చు. మోక్షం కావాలంటే మాత్రం కర్మల వలన అయేది కాదు. మరి దేని వలన అవుతుందంటే జ్ఞానము

→ మరి భక్తి అని ఒకటి ఉంది కదా అంటే అది కూడా జ్ఞానంలోకే పోతుంది

జ్ఞాన ప్రాప్తి కి ఉపాయము (8 to 13)

అతో విముక్త్యై ప్రయతేత విద్వాన్
సంన్యస్త బాహ్యార్థ సుఖ స్పృహాస్సన్ ।
సంతం మహాంతం సముపేత్య దేశికం
తేనోపదిష్టార్థ సమాహితాత్మా ॥ 8 ॥

→ అతః, విముక్త్యై, ప్రయతేత, విద్వాన్, సంన్యస్త, బాహ్యార్థ సుఖ స్పృహా, సన్, సంతం, మహాంతం, సముపేత్య, దేశికం, తేన, ఉపదిష్టార్థ సమాహితాత్మా

→ విద్వాన్ = తెలివైనవాడు, తెలిసినవాడు. ఇప్పుడు జీవితంలో ఒక మార్గాన్ని చూస్తున్నాడు, ఆ మార్గం ఎవరికీ చూపరాదు ఇది, తెలిసినవాడు మాత్రమే ఆ మార్గాన వెళతాడు. ఉపనిషత్ పాఠం చెపితే ఎంత మంది వస్తారు! ఎవడో తెలిసినవాడు, ఒకడు వస్తాడు. అందుకని విద్వాన్.

అతః = ఇందువలన, ఇందువలన అంటే ఎందువలన? "కర్మ వలన మోక్షం లేదు గనుక", అనగా విద్వాన్ = తెలిసి ఉన్నవాడు, విముక్త్యై = మోక్షము కొరకు ప్రయతేత = ప్రయత్నమును చేయవలెను. కాబట్టి ఏమైనా తెలివితేటలు మీకు ఉన్నట్లయితే మీరు ఏవో కర్మలు చేసి పుణ్యాన్ని పోగేసే ప్రయత్నం, మానేసి ఆ మోక్షం కొరకు ప్రయత్నం చేయాలి.

→ ఏదో కర్మ చేయటం, ఏదో పుణ్యం మూట కట్టడం, ఆ పుణ్యంతో ఈ స్వర్గానికి వెలతారు. దానికి ముందు ఇక్కడ దేహాత్మగా చేయాలి. దాని కోసం ఏదో రోగయా, రొచ్చో తప్పదు. పుణ్యాలతో పాటు పాపాలు కూడా ఏవో ఉండి ఉంటాయి. అవి నరకానికి పట్టుకుపోయే అవకాశం ఉంటుంది కాబట్టి ఈ దారి సరైన దారి కాదని. జ్ఞానము, మోక్షము అని చాలా మంచి దారి అని తెలిసి ఉన్నవాడు మోక్షం కొరకు ప్రయత్నం చేస్తే మంచిది

→ జనులు ప్రయత్నం ఏం చేస్తారో తెలుసునా? డబ్బు కోసం ప్రయత్నం చేస్తాయి ఇంకో ప్రయత్నం భోగాల కోసం, ఇంకో ప్రయత్నం పుణ్యం చేసి పరలోకం కోసం చేస్తారు. ఈ మూడు ప్రయత్నాలే చేస్తాయి. మోక్షం కోసం ప్రయత్నం చేయరు: వాళ్ళకి తెలియదు. ఎవడో తెలిసి ఉన్నవాడు మాత్రం మోక్షం కోసం ప్రయత్నం చేస్తాడు. మంచిది

→ వాడు ఎలా చేయాలో తెలుసునా మోక్షం కోసం ప్రయత్నం

సన్న్యస్య బాహ్యార్థ సుఖ స్పృహాం సన్ = సన్న్యస్య = విడిచిపెట్టబడిన, బాహ్యా = బయట ఉండే, అర్థ = విషయములు యందలి, సుఖ = సుఖములపై, స్పృహా: = కోరిక కలవాడు గా, సన్ = ఉండు, ప్రయతేత = ప్రయత్నము చేయవలెను

→ వాడు మోక్షం కోసం ప్రయత్నం చేయాలంటే ఒక condition పెట్టారు. ఏమిటి ముందు వాడు ఇలా ఉండాలి (సన్) ఏమిటి ? బాహ్యము నందు ఉండే విషయ సుఖముల ఏవి కలవో వాటిమీద స్పృహని విడిచిపెట్టినవాడు కావాలి మనం వివేక చూడామణి చదువుకోవాలి అనుకుంటే రాత్రి Dinner party మీద కోరికని విడిచిపెట్టాల్సి ఉంటుంది etc

→ నిజానికి బాహ్యము నందు ఉండే భోగములు, వాటినే విషయ భోగములు అంటారు, అవి ఐదు. శబ్ద, స్పర్శ, రూప, రస, గంధ. చెవి - శబ్దం, చర్మం - స్పర్శ, కళ్ళకి - రూపం, నాలుక - రసం, ముక్కు - గంధం. భోగములు బయట ఉంటాయి వాటిమీద కోరిక మనలోపల ఉంటుంది. ఈ కోరికని పెట్టుకొని మీరు వేదాంత class కి వెళ్ళటం అనవసరం. ఏమీ ఉపయోగం లేదు

Eg: COVID hospital కి వెళ్ళాలంటే ఎలా వెళ్తారు? ఆ PPE Kit తో వెళ్ళాలి

→ వేదాంతం class కి వెళ్ళాలంటే condition - బాహ్య విషయములపై మన లోపల ఉండే కోరిక ఏది గలదో దాన్ని వీడిచి మీరు మోక్షం కొరకు ప్రయత్నం చేయవలెను. సరే మంచిది వదిలిపెట్టేసాము అండి. ఇప్పుడు ఏం చేయాలి?

→ సంతం = సత్పురుషులయినట్టియు, మహాంతము = గొప్పవాడైన, దేశికం = ఆ ఆచార్యుని, సముపేత్య = సమీపించి.

→ దేశిక శబ్దాన్ని వాడారు. దేశిక అంటే దారి చూపేవాడు అని అర్థం. సాధారణంగా లోకంలో గురువులు ఏదో ఒక formula ని అందచేసే వారిలా ఉంటారు. formula అంటే మంత్రం. మంత్రం అందజేయటానికి గురువుగారికి ఎంత సమయం 5 నిమిషాలు పడుతుంది. దానికి ఎంతసేపు, ఇంక బ్రతికి ఉన్నంత కాలము అదే. ఆ మంత్రాన్ని జపం చేసుకోవటం. అలాగ ఒక మంత్రాన్ని ఇచ్చే గురువు కాదు ఇక్కడ, దారి చూపే గురువు.

→ మీరు ఎక్కడైనా దారి తెలియని ప్రయాణం చేస్తే, అప్పుడు దారి చూపే వాడి విలువ అర్థం అవుతుంది.

→ మోక్షంనకు దారి ఇది అని చూపించే ఆ ఆచార్యుని వద్దకు మీరు వెళ్ళాలి. ఆయన ఎటువంటి వాడు అయి ఉంటాడో కూడా చూసుకోవాలి. ప్రేమించే స్వభావం, గొప్పవాడు (విద్యావంతుడు, బోధించే సామర్థ్యం గలవాడు) అయి ఉండాలి. సంస్కృతం వచ్చి ఉండాలి వేరే చూడమని చెప్పాలంటే వచ్చి ఉండాలి ఆ తత్త్వం బోధించే సామర్థ్యం గలవారైన - అది గొప్పవాడు అంటే దాని వెనక చాలా తపస్సు ఉంటుంది, అలా శ్లోకం చూడంగానే ప్రతిపదార్థ వివరణ, అలాగ అరటి పండు వలిచి చెప్పినట్టు చెప్పాలంటే. అవిచ్ఛిన్న తపస్సు చేసి దాంట్లో పరిపక్వత చెందిన వాళ్ళను పట్టుకోవాలి. వెళ్ళి ఏం చేయాలి?

→ తేన = ఆయనచేత, ఉపదిష్టార్థ సమాహితాత్మా = ఉపదిష్ట = ఉప-దేశింపబడిన అర్థ విషయములందు, సమాహిత = focus చేయబడిన ఏకాగ్రం చేయబడిన, ఆత్మా = బుద్ధిగలవాడై.

→ ఆయన బోధిస్తాడు అయ్యా మీరు మోక్షంనకు లాగించే జ్ఞానం బోధించుడు అని అడిగితే ఆయన సంతం కదా, సజ్జనం కాబట్టి బోధిస్తాడు. ఆ బోధించిన దానిపై మీరు మనస్సుని పెట్టవలెను. మనస్సు పెట్టటం అంటే ఏమిటో తెలుస్తా అండి

బోధించే విషయం ఏదో ఒకటి ఉంటే మీ మనస్సు ఇంకెక్కడో ఉండనుకోండి, అంటే మీ మనస్సు దానిమీద పెట్టలేకన్నమాట.
ఉదా÷ మిగతా విషయాలన్నీ కట్టిపెట్టి, మనసు దీని మీద పెట్టి, విషయాన్ని గ్రహించి, ఆ తరువాత ఆ గ్రహించిన విషయాన్ని నెమరు వేసుకొని దాన్ని సరిపోల్చి చూసుకొని వేరు వేరు మహాత్ములు ఏయే సందర్భాలలో ఏమన్నారో చెప్పినారు అని సరిపోల్చి చూసుకొని జీవితంలో ఆ తెలుసుకున్న దాన్ని ఆచరణలో పెట్టవలెను. అది మనస్సు పెట్టుట అంటే

→ ~~Q&A~~ :- 9 వ శ్లోకం

→ ఎవరికి వారు తమను తాము ఉద్ధరించుకోవలెను అనే principle మీద జీవించాలి. సహాయం తీసుకోవచ్చు, సలహా తీసుకోవచ్చు. కానీ ఉద్ధరించుకోవటం మాత్రం ఎవరికి వారే ఉద్ధరించుకోవాలి. Self reliance అంటే తనపై తాను ఆధారపడి జీవించుట. తనపై తాను ఆధారపడాలి. ఇతరులపై ఆధారపడుతూ చేయరాదు. దానివల్ల ఇతరులకు బరువు అవుతుంది వీరు fail అవుతారు. ఇతరులపై ఆధారపడేవారు. ఇది, దీనిలో గమనించవలసింది ఏమంటే భౌతిక విషయాలలో ఇతరులపై ఆధారపడుటలో తప్పు లేదు
ఉదా÷ భోజనం. మానసిక విషయాలతో ఇతరులపై ఆధారపడినట్లయితే చాలా ఇబ్బంది పడాల్సి వస్తుంది. ఉదా÷ నా పక్కన నువ్వు ఉంటేనే నేను శాంతంగా ఉండగలుగుతాను అనుకోండి అవతల మనిషికి చాలా బరువు అవుతుంది. నువ్వు నాముందు ఎప్పుడూ ఇలా ఉంటేనే నాకు ధైర్యం లేకపోతే లేదు అనుకోండి, వీరు ఇంక అన్ని మానసిక ఆవేశం ముందు నిలబడాలి దీన్ని మానసిక పరాధీనత అంటారు. అది ఉండరాదు

→ Self reliance = తనపై తాను ఆధారపడుట. శ్రీకృష్ణుడు అర్జునుడిని self reliant గా ఉండమన్నాడు.

→ తరువాత మనిషి

ఉద్ధరేదాత్మనాత్మానం మగ్నం సంసార వారిధే ।
యోగారూఢత్వమాసాద్య సమ్యగ్దర్శన నిష్ఠయా ॥ 1 ॥

→ తరువాత మనిషి తనని తాను ఉద్ధరించుకోవాలను అంటే ఎక్కడ నుంచి ఉద్ధరించుకోవాలి?

సంసారం అనే సముద్రంలో మునిగిపోతూ ఉన్నాడు తనని తాను ఉద్ధరించుకోవాలి. దీంట్లో చెప్పదగ్గ అంశాలు చాలా ఉంటాయి. ఇప్పుడు నీళ్లలో ఎవరైనా పడ్డారనుకోండి వాడిని పైకి తీసుకురావాలంటే వాడు సహకరించకపోతే మీరు పైకి తీసుకురాలేరు. వాడు సహకరించాలి

Eg: దేవుడి పాట - మునిగిపోతున్న వాళ్ళని ఎంతోమందిని నేను పైకి లాగి ఉద్ధరించాను కానీ ఎవడైతే పైకి రావాలనే ఉత్సాహాన్ని చూపించాడో వాణ్ణి మాత్రమే నేను కూడా ఉద్ధరించగలను

→ కాబట్టి self reliant గా ఎవరికి వారే తమని తాము ఉద్ధరించుకోవాలి అనేటువంటి ఆత్మ నిర్భరతను కలిగి ఉండవలెను. దానికి ఆత్మ విశ్వాసం కూడా ఆవశ్యకము. ఆత్మ విశ్వాసం ఉన్నవారు మాత్రమే ఆత్మ నిర్భరంగా ఉండగలరు

→ భగవద్గీతలో ఈ విషయాన్ని బాగా వివరంగా చెపుతారు. లోకంలో ఎలా ఉంటారంటే భయస్వభావంతో ఉంటారు. అన్నింటికీ భయపడుతూ ఉంటారు అనేక అంధవిశ్వాసాలలో మునిగి ఉంటారు. వాళ్ళు ఏం చేస్తారంటే ఏ దేవదేవతలు వచ్చి ఉద్ధరిస్తారని చూస్తారు. నిన్ను నువ్వు ఉద్ధరించుకుంటే దేవతలు వచ్చి నీకు సహకరిస్తారు. అంతేగానీ నువ్వు ప్రయత్నం చేయకుండా దేవదేవతలు కూడా నీకు సహకరించరు

→ తరువాత ఏవో కొన్ని గుడ్డి నమ్మకాలు పెట్టుకొని అవి మనల్ని ఉద్ధరిస్తాయి అని అనుకుంటారు. అది సరికాదు.

→ Eg: Q&A - ఒక మానవుని ఆయుర్దాయం పుట్టుకతోనే నిర్ణయించి ఉంటుందా మనం ఎంతకాలం బ్రతకాలి అనేది ముఖ్యం కాదుగా. ఏం నిర్ణయించిందో, ఏం నిర్ణయించలేదో అలాగ అంటారు పుట్టుకతోటే నిర్ణయించి ఉంటుంది అని అంటారు. శాస్త్రీయంగా చెప్పాలంటే అంటే మాటే, పుట్టుకతోనే నిర్ణయించబడి ఉంటుంది. ఎందుకంటే ఈ దేహము ప్రారబ్ధ కర్మాధీనంగా వస్తుంది కాబట్టి ఆయుర్దాయం పుట్టుకతోటే నిర్ణయించబడి ఉంటుంది. కాబట్టి ఇంక దాని గురించి చింత అనవసరం

→ మనం జాగ్రత్తలు తీసుకోవటం ఎందుకు? బ్రతికి ఉన్నంత కాలం సుఖంగా బ్రతకటం కోసం. జీవితాన్ని Length పొడిగించటం కోసం కాదు
Eg:- 70 years బ్రతకాల్సినవాడు ముందు జాగ్రత్తలు తీసుకోకుండా కాలో ఏదో పోగొట్టుకుంటే 70 years కుంటివాడుగా బ్రతకాలి కదా అందుకోసం
కాబట్టి ముందు జాగ్రత్తలు తీసుకుంటూ భగవంతుడు ఇచ్చిన ఆయుర్దాయంలో ఆ నిర్ణయాన్ని భగవంతునికే వదిలేసి మనం మన కర్మల్ని చేసుకుంటూ ముందుకు వెళ్ళిపోతూ ఉంటాం

*→ ఎంతకాలం బ్రతుకుతాము అన్నది కాదు point, మీరు చదివిన శ్లోకంలో మీకు ఏమి అర్థం అయింది? మనిషి స్వరూపంలో చావు లేదు అని తెలుసుకోవటం that is the point. అందుకోసం మీ స్వరూపాన్ని తెలుసుకోవటం మనం ఇతరులకి సేవను ప్రేమగా చేయగలగామా? ఆత్మ స్వరూపాన్ని తెలుసుకొని మోక్షము పొందగలిగినామా? అది ముఖ్యం.

→ శ్లోకంలో కూడా, ప్రతీ వాడు కూడా సంసారం అనే సముద్రంలో మునిగిపోతూ ఉంటాడు Eg:- అనకాయల బుర్ర in సముద్రం. అంటే దాన్ని ఎలా అర్థం చేసుకోవాలి నిత్య జీవితంలో ఒక రోజు సుఖం, ఇంకోరోజు దుఃఖం, ఒక రోజు ఆరోగ్యం, ఇంకోరోజు అనారోగ్యం. ఒకరోజు ప్రేమ, ఇంకోరోజు కలహం. ఇలాగ జనులు అనేకవిధాల అసంతోషాలతోటి బ్రతుకుతుంటారు. అనేకవిధాల భయంతోటి బ్రతుకుతుంటారు ఇక్కడ ఈ అసంతృప్తం, భయము వీటికే సంసారము అని పేరు. ఆ సంసారంలో మునుగుతూ, తేలుతూ ఉంటాడు. వీడు తనని తానే ఉద్ధరించుకోవలెను

→ సాధారణంగా జనులు ఎలా ఉంటారంటే మనం ఎవరైనా కొంచెం డబ్బులు ఇచ్చేస్తే వాళ్ళు మనని ఉద్ధరిస్తారు అని అనుకుంటారు. Eg:- దక్షిణ for a swamiji

→ అలాగ ఏమీ కుదరదు ఎవరికి వారే ఉద్ధరించుకోవలెను. ఉద్ధరించుకోవాలంటే మీరు ఆ సంసార సముద్రంలో మునుగుతూ తేలుతూ ఉంటారు. మీరు ఏమి చేయాలి? యోగం అనే పెద్దపడవ ఎక్కాలి. యోగం అనగానేమి యోగం అంటే రెండు అర్థాలు 1) ఆత్మ జ్ఞానమునకు యోగం అని పేరు. ఆ జ్ఞానమే మనల్ని మోక్షమునకు తీసుకుపోతుంది గనుక ఆ జ్ఞానం ను పొందవలెను. అది యోగం. కాబట్టి మీరు జ్ఞానాన్ని సంపాదించుకొని తద్వారా ముక్తి మీరు

ఉద్ధరించుకొనవలెను. తరువాత. ఈ జ్ఞానమును సంపాదించుట అనగానేమి
జ్ఞానమునకు మంచి పేరు ఉన్నది వివేక చూడామణిలో. ఏమిటంటే
ఆ పేరు "సంయగ్దర్శనం"

→ మీరు ఒక వస్తువును సరిగ్గా గుర్తుపట్టుట. దాన్ని సంయక్ దర్శనం అంటారు
Eg:- త్రాడును చూసి పాము అనుకుంటే అది భ్రాంతి దర్శనము. చూస్తున్నారు
కానీ భ్రమ పడుతూ చూస్తున్నారు. త్రాడును త్రాడు అని తెలుసుకుంటే అది
సంయగ్దర్శనము.

→ దీనిని మీరు జీవితానికి అన్వయిస్తే Eg:- ఎంతకాలం బ్రతుకుతాము
అన్నది ప్రశ్న కాదు బ్రతికినంతకాలం మనం ఏమి సాధించాలి అనేదే ప్రశ్న

→ సాధించవలసినది ఏమి? మనం ఆత్మ స్వరూపం యొక్క జ్ఞానమును పొంది
తీరవలెను. అది సంయక్ దర్శనం.

→ నిత్య జీవితంలో road మీద వెళ్ళేటప్పుడు Road rules ని పాటించవలెను

→ Eg:- ఆహారం ను తినుట దేనికొరకు అంటే దేహయాత్ర కొరకా, భోగం
కొరకా? ఇంట్లో లోక దృష్టి ఎలా ఉంటుందంటే భోగం కొరకు అని ఉంటుంది
మీరు ఇంట్లో భోగదృష్టితో వండుతున్నారా! ఆరోగ్య దృష్టితో వండుతున్నారా
జీవన శైలి భోగం కొరకు నడుస్తుందా లేక ఆరోగ్యం (శారీరక, మానసిక) కొరకు
జీవన శైలి కలదా! Suppose భోగ దృష్టి ఉన్నదనుకోండి అది సంయక్
దర్శనం కాదు.

→ కాబట్టి చిన్న విషయంలో కూడా మీకు సంయక్ దర్శనం ఉండాలి. చాలా
జాగ్రత్తగా ఆలోచించి తెలుసుకొని, ఆ తెలుసుకున్న దాన్ని జీవితంలో ఆచరణ
లో పెట్టుకోవాలి. ఇలా చేస్తే ఆత్మ స్వరూపం విషయంలో మీరు సంయక్ దర్శనా
న్ని కలిగి ఉండి, ఆ సంయగ్దర్శనం పై మీకు పెద్ద ప్రేమ ఉండాలి, గట్టిగా
పట్టుకోవాలి దాన్ని, దాన్నే నిష్ఠ అని అంటారు. అటువంటి నిష్ఠతో మీరు ఆత్మజ్ఞానం
అనే పైమెట్టుని ఎక్కి తద్వారా సంసారం అనే సముద్రంలో మునిగిపోకుండా
మిమ్మల్ని మీరు కాపాడుకొనవలెను. అది కష్టం.

→ సంసార వారిధౌ = సంసారం అనే సముద్రము నందు, మగ్నం = మునిగిపోయి
ఆత్మానం = తనను, ఆత్మన = తన చేతనే, ఉద్ధరేత్ = ఉద్ధరించుకొనవలెను

→ సంసార సముద్రంలో మునిగి పోతున్నవాడు, తన ప్రయత్నం చేతనే తన తెలివితేటలతోనే తనని ఉద్ధరించుకొనవలెను.

Eg ÷ నీటిలో రాయి ఎందుకు మునిగిపోతుంది బెరడు ఎందుకు మునగదు.

మనిషి specific gravity నీటికంటే ఎక్కువా? తక్కువా? (0.85)

బెరడు పట్టుగా పడితే మునగదు. కాని వదిలి కొట్టుకోవటం ద్వారా మునిగిపోతాడు

→ యోగారూఢత్వం = యోగం అనే పైమెట్టునకు ఎక్కుటకు, ఆసాధ్య = పొంది, మరి యోగం అనే పైమెట్టు ఎక్కాలి. కర్మయోగం కర్మ కాదు, భక్తి యోగం, భక్తి కాదు, జ్ఞాన యోగం,

Eg ÷ జ్వరం అందరికీ తెలుస్తుంది. Doctor దగ్గరికి వెళ్ళటం ఎందుకు? అంటే అది ఏమి జ్వరము అది ఎలా తగ్గుతుంది? అనేది Doctor కి తెలుస్తుంది దాన్ని జ్ఞాన యోగం అంటారు. ఆ జ్ఞానం వీళ్ళ ఎవరి దగ్గర లేదు. అది Doctor దగ్గర ఉంది. అదే రకంగా

→ జీవితమనగా ఏమి, ఆత్మ అనగా ఏమి, నా స్వరూపమేమి? అనే విషయంను చక్కగా తెలుసుకొనుట. అనేది జ్ఞానము అది ఒక యోగము. ఆ యోగా అనే పై మెట్టుని మనం ఎక్కాలి సంయగ్దర్శన నిష్ఠని మనం కలిగి ఉండాలి. ప్రతీ సందర్భం లోను మనం స్పష్టంగా తెలుసుకొని ఉండాలి. Clarity of understanding.

తాగే నీరు ఎలా ఉండాలి, స్వచ్ఛంగా, clean గా ఉండాలి. అలాగే మీ యొక్క జ్ఞానం కూడా clarity, స్వచ్ఛంగా ఉండాలి అంటే ఆ జ్ఞానంలో కాలుష్యం ఉండరాదు.

→ జ్ఞానంలో కాలుష్యం ఏమిటి? అజ్ఞానము, అంధవిశ్వాసము. అవేవి ఉండరాదు. చక్కటి clarity of understanding ఉండాలి. ఏది తెలిసినా స్పష్టంగా తెలుసుకొనవలెను అనే నిష్ఠ ఉండాలి "సంయగ్దర్శననిష్ఠయా"

→ Eg ÷ వంట వండటం - అది తెలుసుకోవాలి

Eg ÷ సోదరులకు ఆస్తి విషయంలో ఏదైనా తేడా వస్తే. నూటికి నెగ్గాలి అని గాని ఒప్పుకోకుండాని కోర్టుకి వెళ్ళి కలిపిస్తే అది అజ్ఞానం. ప్రేమతో ఆ Advantage ఎదుటివాళ్ళకి ఇవ్వటం - సంయగ్దర్శనం

→ జీవితంలో రూపాయలకోసం కొట్టుకుంటున్నారు అంటే వారు సంయగ్దర్శనం ఎరుగరు

→ ఎవరైనా అవమానించారనుకోండి, తిరగబడి మళ్ళీ దెబ్బలాడాలనుకోరండి, వాడికి
సంయగ్దర్శనం లేదు. అవమానించిన వాళ్ళని ఆశీర్వదించి తన దారిన తాను వెళ్లిపోతాడో
వాడు సంయగ్దర్శనం గలవాడు

→ జీవితంలో ప్రతి అడుగులో కూడా సంయగ్దర్శనం ఉండాలి. దేవుణ్ణి పూజిస్తున్నారు
దేవుడనగానేమి? ఏమిటి అసలు ఇంతమంది దేవుళ్ళు ఎందుకు ఉన్నారు? పూజ అంటే
ఏమిటి? ఇవన్నీ తెలియాలా, అక్కర్లేదా? తెలియాలి దాన్ని సంయగ్దర్శనం అంటారు
దేవుణ్ణి పూజించటం ఎందుకు? దేవుడు ఎక్కడ ఉంటాడు? గుడిలో ఉంటాడా,
విగ్రహాలలో ఉంటాడా, హృదయములో ఉంటాడా? అసలు ఏమిటి రహస్యం? తెలుసుకోవాలి

→ కాబట్టి జీవితంలో ప్రతి అడుగులో, మనం దేవుణ్ణి చేసే ఆరాధనలో ప్రతి
step లో మీరు సంయగ్దర్శనం ను అభ్యాసం చేస్తే ఆ కర్మయోగం, భక్తియోగం,
జ్ఞాన యోగం అనే పై మెట్టుకి ఎక్కితే తద్వారా మీరు సంసార సముద్రంలో
మునిగిపోకుండా మిమ్మల్ని మీరు కాపాడుకున్నవాళ్లు అవుతారు

* → సంసార వారిధౌ = సంసారమనే సముద్రం నందు, మగ్నం = మునిగి
పోవుచున్న, ఆత్మానం = తనను, ఆత్మనా = తనచేతనే, యోగారూఢత్వం =
యోగం అనే పై మెట్టును ఎక్కుటను, ఆసాద్య = పొంది, అంటే పైమెట్టు
ఎక్కి అని అర్థం, సంయగ్దర్శన నిష్ఠయా = సంయగ్దర్శనము నందలి నిష్ఠచే
ఉద్ధరేత్ = ఉద్ధరించుకొనవలెను

సంన్యస్య సర్వకర్మాణి భవబంధ విముక్తయే ।
యత్యతాం పండితైర్ధీరై రాత్మజ్ఞాన ఉపస్థితైః ॥ 10 ॥

→ సంన్యస్య, సర్వకర్మాణి, భవబంధ విముక్తయే, యత్యతాం, పండితైః,
ధీరైః, ఆత్మజ్ఞానే, ఉపస్థితైః

→ చూడండి మానవులు ఎలా ఉంటారంటే ఏదో ఒక కర్మని చేయటమే
ప్రధానంగా పెట్టుకొని జీవిస్తూ ఉంటారు. పని చేయటమే ప్రధానము. ఆ పని
ఏమిటి? లౌకికమైన కర్మలు ఉంటాయి పనులు. లౌకికమైన కర్మలు అంటే వాటిని
అన్నింటినీ కలిపి రెండు catagories లో వేస్తారు. అర్థ, కామ. రెండు

ఇంకో సమస్య కూడా ఉన్నది. మనుష్య జీవితం అంతా అయిపోతుంది ఆ జీవితం అయిపోయాక ఇంకా ఏదో ఉంటుంది కదా మరి. ఉంటుందని ఒక అభిప్రాయం స్వర్గం, నరకం ఇలాంటివి ఏవో. కాబట్టి మనం స్వర్గానికి వెళ్ళాలి, నరకానికి వెళ్ళకూడదు అంటే దానికి కూడా మనం ఆ దేవుణ్ణి ఆరాధించాలి. ఇదంతా కూడా కర్మ. అర్థము అంటే కర్మ, కామము అంటే కర్మ, ధర్మము అంటే కర్మ.

→ వీటిలో మీకు మోక్షము ఉండదు. మోక్షము అనే దాన్ని వేరే పెట్టారు. దీని అభిప్రాయం ఏమిటంటే ఈ అర్థం కోసం ఈ భోగముల కోసం వాటిలో వచ్చే ఆటంకాలను అధిగమించుటకై వేర్వేరు దేవతలను ఆరాధించే ఈ కర్మలు ఈ జపహోమం అంతా, ఈ బంధి అంతా, ఈ గోల అంతా. దీని నుంచి బయట పడే అవకాశం ఉన్నదా? ఉన్నది. దానికి మోక్షం అని పేరు. వివేకచూడామణిలో మోక్షం పురుషార్థం ఇక్కడ, ధర్మార్థ కామములు కావు

→ మీరు జాగ్రత్తగా గమనించండి. ధర్మార్థ కామములు అంటే పేరుకి మూడు పురుషార్థములైనా అన్నీ కూడా కర్మలో అంతర్గతములు అవుతాయి. కర్మలో భాగంగా ఉంటాయి. ఈ మోక్షం అనేది మట్టుకు కర్మతో దానికి సంబంధం ఉండదు. జ్ఞానము తెలుసుకొనుట. కొన్ని సందర్భాలలో జ్ఞానం చేసేపనిని కర్మ చేయలేదు.

Eg: ముగ్గురు నడిచి వెళుతున్నారు, వారికి అడ్డంగా పాము కనపడింది దాంట్లో ఒకడు లాఠీ కోసం పరుగెత్తాడు, ఇంకొకడు పాము మంత్రాన్ని జపం చేయటం మొదలెట్టాడు, మూడవ వాడు అలా కాదయ్యా కంగారు పడకు లాఠీకి తొందర లేదు, మంత్రానికి తొందర లేదు అని Battery light ని వేసాడు అది పాము కాదు త్రాడు. అని తెలుసుకున్నాడు. ఇది పాము కాదు త్రాడు అని ఎప్పుడయితే జ్ఞానం కలిగిందో ఆ జ్ఞానం వల్ల ప్రయోజనం ఏమిటి? భయం తొలగుట యే. అభయాన్ని పొందెదరు. భయం లేకుండుట అనేది జీవితంలో గొప్ప వరము. ఎందుకంటే మానవులు భయపడుతూ జీవిస్తూ ఉంటారు భయము తొలగిపోవుట. దానికే మోక్షము అని పేరు. భయం నుండి విముక్తి. భయం నుంచి విముక్తి తెలుసుకుంటే వస్తుంది. కాబట్టి అజ్ఞానకర్మ వల్ల ఉపయోగం ఏమీ లేదు

→ ఈ కథ సందర్భంలో మూడు వికల్పములు ఉంటాయి. కర్మ వలన భయ విముక్తి కలుగుతుందా? కలుగదు. , కర్మ జ్ఞానము కలిపి పెట్టుకుంటే కలుగదు కేవలం జ్ఞానం వలన మాత్రమే భయ విముక్తి కలుగును. ఇది దృష్టాంతం

→ కాబట్టి జీవితంలో కర్మ చేసే సందర్భం ఒకటి ఉంటుంది, ఆ సందర్భం అయిన తరువాత ఒక stage వచ్చిన తరువాత ఈ కర్మలని అన్నింటినీ పక్కన పెట్టి మీరు జ్ఞానం మీద మనస్సు పెట్టుకోండి.

→ జ్ఞానం అంటే తెలియుట. దేనిని తెలియుట? తన స్వరూపాన్ని తెలియుట
① కర్మలను పక్కన పెట్టి జ్ఞానం వైపు వెళ్ళాలి. ② ఇంతవరకు మన జీవితం ఎలా నడిచింది. మన దృష్టి అంతా కూడా జగత్తు మీదైన ఉంది. లేదా ఆ పైవాడి మీద అయినా ఉంది కానీ తన మీద లేదు

→ మీరు ఆలోచించండి. మీరు నిద్ర పోయారు. నిద్రలో నేను లేదు జగత్తు లేదు, దేవుడు లేడు. నిద్ర లేచారు. ఈ మూడింటిలో ఏది ముందు వస్తుంది నేను ముందు వస్తుంది తరువాత జగత్తు తరువాత దేవుడు. అయితే మన దృష్టి అంతా కూడా జగత్తు మీద, దేవుడి మీద. అర్థకామములు అంటే జగత్తు మీద దృష్టి, ధర్మము అంటే దేవుడి మీద దృష్టి. దేవుడంటే మళ్ళీ దాంట్లో ఏవో చాలా విభాగాలు ఉంటాయి. ఇంత మంది గ్రహములు, రాహు కేతువులు, నల్ల పోచమ్మ, గండి మైసమ్మ, పట్లాలమ్మ, etc

→ కాబట్టి మొట్టమొదట నేను, తరువాత జగత్తు, దేవుడు. కానీ ఇప్పటి వరకు నేను గురించి అసలు ఆలోచన లేదు. పట్టింపే లేదు. ఎంతసేపూ దృష్టి జగత్తు మీదే. దానికి అర్థకామములు అని పేరు. ఎందుకంటే ధనము, భోగాలు ఈ రెండూ కూడా జగత్తులోనే ఉంటాయి. మూడవది ధర్మము. ఈ దేవుడు ఆ దేవుడు. ఈ పూజ ఆ పూజ etc

→ ఇప్పుడు మొదటి సారిగా మోక్షం మనకు కావాలంటే, ఈ ధర్మ, అర్థకామ వాటి యందు మోక్షము లేదు. మోక్షము తన స్వరూపమును తెలియుట యందు గలదు. నేను అనే అనుభవం ఏది గలదో దాని గురించి మీరు బాగా తెలుసుకోవాలి. ఇటువంటి ఆలోచనని మీరు జాగ్రత్తగా మనస్సుని తెచ్చుకోవాలి. ఇక్కడ కర్మ తోటి ఒరిగేది

ఏమీ ఉండదు. అలాగే జ్ఞానమే. రజ్జు సర్ప దృష్టాంతంలో కర్మలతోటి అక్కడ
ఉపయోగం ఏమీ ఉండదు. కర్మ ప్రయోజనం ఉన్న సందర్భం వేరే ఉంటుంది
ఇక్కడ జ్ఞానం వలన మాత్రమే మీరు కృతార్థులు అవుతారు. ఆత్మ స్వరూపాన్ని
ఆత్మను తెలియుట వలన మాత్రమే ముక్తి " " .

→ ఇప్పుడు మీరు ఆలోచించండి కర్మలను చేస్తూ ఉంటూ ధనమును సంపాదిస్తూ
భోగాలను అనుభవిస్తూ, ఆ tension లో ఆ బాధలు పెరిగి పెరిగి ఇప్పుడు మీరు
అలసిపోతారు. మానసికంగా కొంత కృంగిపోతారు. అప్పుడు మీకు ఊరటను
ఇచ్చేది ఏమిటి? జ్ఞానము - కర్మ కాదు. కాబట్టి మీరు ఈ జ్ఞాన విషయము
లో శ్రద్ధని పెట్టండి అని ఉపోద్ఘాతంలో ఉన్నాం మనం

→ కర్మలు చేసినంత కాలం చేశారండి అవి పక్కన పెట్టండి. మీరిప్పుడు
జ్ఞానం మీద మనస్సును పెట్టండి

→ సర్వ కర్మాణి = కర్మలనే అన్నింటిని సంన్యస్య = పక్కన పెట్టి
సన్న్యాసం అంటే అది. పక్కన పెట్టటం. కర్మలని అన్నింటిని పక్కన పెట్టటం
అంటే మనం వాటిని నేను వ్యతిరేకించం. పక్కన పెడుతాం. ఎందుకోసమని?
భవబంధ విముక్తయే = సంసార బంధము నుంచి విముక్తి కొరకు,
పండితైః = తెలివితేటలు గల, ధీరైః = వివేకము గల, సాధకుల చే
ఆత్మ జ్ఞానే = ఆత్మ స్వరూపం నందు నిలిచి ఉండుట యందు,
ఉపస్థితైః = ప్రవేశించిన వారై, లేదా అంటే గట్టిగా పట్టుకున్నవారై
ఆత్మ స్వరూపం నందు నిలిచి ఉండుట అనేదాన్ని గట్టిగా పట్టుకోవాలి
ఊరికే అలా ఓసారి అని వదిలేయటం కాదు. గట్టిగా పట్టుకోవాలి
యత్యతాం = ప్రయత్నం ను చేసెదరు గాక.

→ కాబట్టి ఇంత వరకు మీరు కర్మలని చాలా చేసారు, ఈ కర్మలు అవటం అంటూ
ఏమీ ఉండదు. అలా చేసేకొలదీ వస్తుంటాయి కర్మలు. ఈ అర్థకామములను,
దేవతలను పూజించి, దేవతలను మెప్పించి తద్వారా ఏదో ప్రయోజనం పొందాలి
అనే దృష్టిని, అంటే ధర్మము. వీటిని అన్నింటినీ పక్కన పెట్టండి.
మీరు ఈ సంసారం అనే బంధం నుంచి మోక్షాన్ని కోరే పక్షంలో మీకు ఈ
ధర్మ, అర్థ, కామ ఉపయోగపడవు.

→ఇప్పుడు డబ్బు సంపాదించే కొద్దీ సుఖము, శాంతి పెరుగుతాయా, తగ్గుతాయా? తగ్గుతాయి. భోగములు అనుభవిస్తూపోతే సుఖ శాంతులు పెరుగుతాయా కరువవుతాయా? కరువవుతాయి. అలాగే పూజలు అన్నీ పెట్టుకొని ఆపూజ ఏ ఫలితము అంటూ అలా పెట్టుకుంటే అది కూడా సంసారంలో బంధిస్తుంది ఈ బంధనముల నుండి విముక్తి పొంది, సుఖము, శాంతి ఈ రెండూ కోరుకోవాలి. సుఖము, శాంతి ఈ రెండూ కోరుకున్నట్లయితే, ఈ పనులన్నీ పక్కన పెట్టండి, చేసినంత కాలం చేసారు ఇప్పుడు పక్కన పెట్టండి. మీరు తెలివి తేటలు తెచ్చుకోండి. పండితైః, పండా అంటే జ్ఞానం. తెలివి తేటలు తెచ్చుకోండి. ఇంత వరకు ఏదో రకంగా జీవితం నడిచింది, ఇప్పుడు తెలివి తేటలు తెచ్చుకోండి. డబ్బు అన్నది ఎంత సంపాదించినా దానికి ఏమీ విలువ లేదు. దానికి upto a point విలువ ఉంటుంది. ఇంక దాని తరువాత దానివల్ల nuisence తప్ప మనకి సుఖ శాంతులు లభించవు సుఖము, శాంతి కాబట్టి తెలివి తేటలు తెచ్చుకోండి

→తరువాత ధీరైః - ధీర అంటే వివేకము కలిగి ఉన్నవాడు. కాబట్టి మీరు కొంచం వివేకం పెట్టుకోండి. అంటే ఏమిటి? ఏది మోక్షమునకు హేతువు? ఏది కాదు! అది వివేకం. కర్మలు మోక్షమునకు హేతువు కాదు, జ్ఞానమే హేతువు అని తెలుసుకొనుట అనే తెలుసుకొనుట ఆ వివేకం తెలుసుకోండి. తరువాత ఆత్మాభ్యాసం నందు నిలిచి ఉండుట. ఉపస్థిత అంటే నిలిచి ఉండుట. అంటే తన స్వరూపం నందు తాను నిలిచి ఉండుట

→మనం ఈ class లో భాగంగానే చిన్న చిన్న meditation కూడా చేద్దాం. మీరు మీ స్వరూపం నందు నిలిచి ఉండుట, అది ఒక గొప్ప అనుభూతిని మీకు ఇస్తుంది. ఇప్పుడు మీరు చూసుకోండి, తెలివిగా ఉన్న సమయమును అంతనూ మన దృష్టి దేనిపై పెడుతున్నాము? అది చూసుకోండి. ప్రాపంచిక విషయాలపై దృష్టి పెడుతున్నాము. అప్పుడప్పుడు దేవుణ్ణి ఇలా అంటుండటం మొత్తం దృష్టి ప్రధానంగా ప్రాపంచిక విషయముల పైనే. మనం ఈ మాత్రం కూడా చేయకపోతే ఎక్కడ ఆయనకి కోపం వస్తుందో అనే భయం తోటి. తెలిసి చేసేది ఏమీ లేదు. ఈ పద్ధతిని మీరు

ఈ పాటికి కట్టిపెట్టండి. కట్టిపెట్టి వేసి మీరు చూడండి - "ఆత్మాభ్యాసే ఉపస్థితే!" తన స్వరూపం నందు తాను నిలిచి ఉండుట అనే దానిని మీరు అభ్యాసం చేయండి

→ మీకు నేను ఎలా చెప్పాలో అర్థంకాక సతమతమవుతున్నాను, ఏదేమంటే మీరు ధర్మార్థ కామముల వెంట పడుతున్నంత కాలము మీకు విశ్రాంతి అనేది దొరకదు. విశ్రాంతి అంటే మానసికమైన విశ్రాంతి. మనస్సులో మీకు సుఖము శాంతి. ఏమండి మీరు కోటి రూపాయలు సంపాదించారనుకోండి, మనస్సులో సుఖము శాంతి లేదనుకోండి, ఏమిటి ఉపయోగం ఆ కోటి రూపాయలతో సుఖము, శాంతి దాని విలువ కట్టుటం ~~[illegible]~~ బృహస్పతి వల్ల కూడా కాదు ఆ " " ఈ బాహ్య విషయముల యందు మనస్సు ప్రసరింప చేసి చేస్తూ ఉండే కర్మల వల్ల లభించదు. మిమ్మల్ని మీరు తెలుసుకోవటం ద్వారా, మీ యందు మీరు నిలిచి ఉండుట ద్వారా మీరొక చక్కని శాంతిని అనుభవానికి తెచ్చుకోగలుగుతారు

** → మీరో పని చేయండి నిటారుగా కూర్చోండి, నిటారుగా కూర్చోవటం ఎందుకు అంటే, ఒకింత dullness ఉంటుంది - కొంచెం dull గా ఉంటారు, ఆ dullness పోయి రక్త ప్రసారం అది బాగా పెరిగి Brain కి, మీరు ఉత్సాహవంతులుగా తయారవటానికి నిటారుగా కూర్చోవటం. ముందు అది పట్టుకోండి మీరు నిటారుగా కూర్చున్నప్పుడు వచ్చిన మార్పును కనుగొనుడు.

→ నిటారుగా కూర్చుంటూనే కళ్ళు మూసుకొని, నిటారుగా కూర్చోగానే మీకు ఏమి మార్పులు వచ్చాయో చూసుకోండి. దేహం నందు ఒక చలాకీతనం వస్తుంది ఉత్సాహం కూడా వస్తుంది. మనస్సు అంతవరకు ఎలా ఉందో తెలియదుగాని ఇలా కూర్చొని కళ్ళు మూసుకొని తనకేసి తాను చూచుకొనుట. తన యందు తాను నిలిచి ఉండుట అనే ప్రయత్నం మొదలు పెట్టగానే మనస్సు ఏమవుందో చూసుకోండి మీకే అనుభవం కలుగుతుంది. మనస్సు శాంతంగా అయిపోతుంది. silent అయిపోతుంది ఇక మనస్సులో సంకల్ప వికల్పముల యొక్క ప్రవాహము ఉండదు. శాంతంగా మీరు నిలిచి ఉంటారు. నేను నేనుగా ఉన్నాను. నేను నేనై ఉన్నాను. నేను నాలో ఉన్నాను నేను నాయందు ఉన్నాను.

→దీంట్లో మీరు గమనించవలసిన రహస్యం ఏమంటే, నేను నాయందు నిలిచి ఉండగా, ప్రపంచం అనేది దూరంగా పోయింది. అది ఎక్కడికి పోయిందో తెలియదు అన్నట్టుగా పోయింది ప్రపంచమే లేదా అన్నట్టుగా, నేను మాత్రమే ఉన్నాను అనే అనుభవం మనకి కలుగుతుంది

→అంటే ప్రపంచం ని పక్కన పెట్టాలి అనుకుంటే, అంత తేలిక అది కానే కాదు. ప్రపంచంను పక్కన పెట్టడం మీరు పెద్దపెద్ద యోగాసనాలు ఏమీ వేయనక్కర లేదు. ధారణా, ధ్యాన, సమాధులు చేయనక్కర లేదు. సరళంగా నేను నాతో, నాయందు నిలిచి ఉన్నాను అనే ఆత్మ నిష్టను పొందగానే ప్రపంచం ను పక్కన పెట్టినట్టే అయినది

→రెండవది నేను నాయందు, నేను నాతో, నేను నేనుగా నిలిచి ఉన్నప్పుడు నాకు నాయందు ఒక చక్కని శాంతి అనుభవమునకు వస్తుంది. మెల్లగా కన్నులు తెరిచి మళ్లీ మామూలుగా విశ్రాంతిగా మీరు కూర్చోండి

→ఇప్పుడు చెప్పింది అర్థమయిందా మీకు. దీంట్లో అర్థం కానిది ఏముంది? దీని పేరు ఆత్మ ధ్యానము అంటారు. ఆత్మ ధ్యానము అనే మాట వింటే అదేదో గొప్ప, మన నుంచి దూరంగా ఉంది అని అనిపిస్తుంది. ఆత్మ మీకు దూరంగా ఉంటుందా? మీరే ఆత్మ స్వరూపులు ఉంటారు. కాబట్టి మీరు ఆత్మ ధ్యానమునందు నిలిచి ఉండండి. ఆత్మ ధ్యానం చేయండి. ఎక్కడో Bankలో ఉన్న డబ్బు గురించో, Americaలో ఉండే కొడుకు, కోడలు గురించి ఆలోచించుకుంటూ కూర్చుంటే, లేదంటే Marketలో ఉండే భోగ సాధనముల గురించి ఆలోచించుకుంటూ కూర్చుంటే మీకు ఏమి లాభముంటుంది దానివలన tention తప్ప. మీరు చేయాల్సినందల్లా, ఇంట్లో ఏవో చిన్న చిన్న పనులుంటాయి నిత్యకర్మ ఉంటుంది, దాన్ని మానేయక్కర లేదు. అది అవుతూ ఉంటుంది మీరు చేస్తారా ఏమి? అది అవుతూ ఉంటుంది. ఉదా: అన్నం వండటం అంటే మీరు వెళ్ళి పొయ్యి మీద కూర్చోరు కదా. అన్నం ఉడుకుతుందా? మీరు ఉడికిస్తారా? అన్నం ఉడుకుతుందా? మీరు దాంట్లో కూర్చొని ఉడికిస్తారా? సహజంగా అయిపోవాల్సినవన్నీ సహజంగా అవుతుంటాయి. మనం వాటికి ఏదో సాధనాన్ని ఇవ్వవలసినంత ఇస్తాం.

→ఈ ప్రాపంచిక విషయముల వెంట తీసే పరుగులు మానేస్తాం. ఆత్మ నిష్ఠుల మై ఉంటాం. శాంతి సౌఖ్యం వీటితో స్వరూపం నందు నిలిచి ఉంటాం. ఎంత సరళంగా ఉందో చూడండి ఇది దీంట్లో మంత్రాలు లేవు, వ్రతాలు, తీర్థాలు ప్రసాదాలు, ఉపవాసాలు ఏమీ లేవు. ఎంత సరళంగా ఉందో చూడండి

→తెలివైన వారు, వివేకం గలవారు ఈ పనిని చేసుకుంటారు. సరళంగా మీకు ఆ శ్లోకంతో పరిచయం చేసేసాను. ఇంకా ఈ విషయం పలు రకములుగా మన ముందు రాబోతోంది.

→భవ బంధ విముక్తయే = సంసార బంధము నుండి విముక్తి కొరకు, సర్వ కర్మాణి = కర్మల నన్నింటిని, సంన్యస్య = ప్రక్కన పెట్టి, పండితైః = తెలివితేటలు గల, ధీరైః = వివేకం గల, సాధకులచే ఆత్మ ధ్యానే = ఆత్మ నిష్ఠ యందు, ఉపస్థితైః = నిలిచి ఉన్న సాధకులచే యత్నతాం = ప్రయత్నం చేయబడు గాక.

→మిమ్మల్ని ఎలా convince చేయాలో నాకు అర్థం కాదు, ఇప్పుడు ఆత్మ ధ్యానం అనే మాటను నేను practical గా చెప్పాను. దాంట్లో ఉండే సూక్ష్మమైన విషయం చాలా simple గా ఉంటుంది. ఎంత simple గా ఉంటుందంటే మీ mind అయినా ఆరు వస్తే అంత simple గా ఉంటుంది. దాంట్లో ఉండే సూక్ష్మమైన విషయాన్ని నేను point out చేస్తాను. మీరు ఆత్మ నిష్ఠలో ఉన్నంతసేపు మీకు శాంతి సౌఖ్యమే తప్ప భయం కానీ, ఒత్తిడి కానీ, చింత కానీ ఇవేమీ ఉండవు. మీ స్వరూపంలో మీరు నిలిచి ఉంటారు. ఈ ప్రయత్నం చేసుకోవాలి తెలివైన వారు.

చిత్తస్య శుద్ధయే కర్మ న తు వస్తూపలబ్ధయే ।
వస్తుసిద్ధిర్విచారేణ న కించిత్కర్మకోటిభిః ॥ 11 ॥

→ఏమండి కర్మలని పక్కన పెట్టమన్నారు కదా, అలా పక్కన పెట్టేస్తే ఎలాగ మరి వాటికి విలువ లేదా? వాటిని సరైన విధంగా తెలుసుకోవాలి కదా! అంటే మంచిది కర్మ వల్ల కలిగే ప్రయోజనం ఉంటుంది. కాని తత్త్వము తెలియుట

ఆత్మ తత్త్వము దొరుకుట. ఆత్మ తత్త్వమును దొరికించుకోవాలి. తన స్వరూపము పూర్ణము దానిని దొరికించుకోవాలి అంటే కర్మ వల్ల ఉపయోగం ఉండదు. కర్మ దేనికో తెలుసునా? ఏదైనా clean చేయాలనుకొంటే కర్మ కావాలి కర్మ అక్కరలేని చోటు ఇంకొకటి కలదు. అప్రాప్తం వస్తువు దొరికించుకోవటానికి కర్మ అక్కరలేదు జ్ఞానం కావాలి.

Eg:- కంఠగత చామీకర న్యాయము = కంఠం నందున్న బంగారు నగ న్యాయము
ఒక రాణీ గారికి బంగారు Necklace ఉన్నది, చాలా ఖరీదైనది. అది కనపడటం లేదు పరిచారికలుకి చెప్పింది. రాజుగారు మంత్రిగారికి చెప్తే, మంత్రిగారు వెంటనే వెతుకుట మానివేయండి. మీ చేయి తీసుకోండి కంఠం మీద పెట్టుకోండి అని చెప్పారు

→ ఇప్పుడు చూసుకోండి మీకు జీవితంలో ఏమి కావాలి? సుఖము కావాలా? ఊర్లో వెతుకుతారేమిటి. ఆత్మ నిష్ఠులు కండు మీకు సుఖము దొరుకుతుంది. మీకు శాంతి కావాలా? ఆత్మ నిష్ఠులు కండు శాంతి దొరుకుతుంది. దేవుడు కావాలా? మీ లోపల ఆత్మ నిష్ఠులు కండు. మీకు మోక్షం కావాలా? ఆత్మ నిష్ఠులు కండు.

→ మాకు 10 రూపాయలు కావాలి. బయటకి వెళ్ళి పని చేయి. ఆత్మ నిష్ఠులైతే రావు cup coffee కావాలి - శుచి కావాలి చెమట పట్టింది అంటే వెళ్ళి స్నానం చేయండి కాబట్టి వస్తువుని దొరికించుకోవటానికి కర్మ పనికి రాదు, పైగా కర్మ ఆటంకం అవుతుంది మరి గమనించాలి Eg:- శాంతంగా ఉన్నప్పుడు మాత్రమే Necklace దొరుకుతుంది కానీ ఏదైనా cleaning చేసుకోవాలనుకొంటే దానికి కర్మ ఉపయోగపడుతుంది. మీకు మనస్సులో చిత్త శుద్ధికి కూడా కర్మ ఉపయోగపడుతుంది. మీకు చిత్తం నందు మాలిన్యం ఏమిటి? మనస్సుకి శుద్ధి ఏమిటి? మనస్సుకి అశుద్ధి ఏమిటో తెలుసుకొని దానిని తొలగిస్తే శుద్ధి అవుతుంది అంతేగదా. అశుద్ధి, మనసుకి అపవిత్రత, అశుద్ధి ఏమిటో తెలుసునా "కామనలు, కోర్కెలు" మనసుకి అశుద్ధి.

→ కాబట్టి మీ మనసులో కోర్కెలు అనే అశుద్ధి పోవాలి అంటే ఏమి చేయాలో తెలుసునా కర్మ చేయాలి. ఎటువంటి కర్మ చేయాలి? నిత్య కర్మ చేయాలి. అంటే ఏ కోరికా పెట్టుకోకుండా కర్మను ఈశ్వరార్పణ బుద్ధితో చేసినట్లయితే, మీ అంతఃకరణం నందలి కోరికలు అన్నీ కూడా జారిపోతాయి. ఇప్పుడు మనం పూజ చేసేటప్పుడు కోరికలు పెట్టుకొని పూజ చేస్తే అంతఃకరణం శుద్ధం అవదు. కోరికలు లేకనే

మానసికో శుద్ధమయితే అవదు. ఏ కోరికా లేకుండా దేవుడు స్మరణంకి వచ్చేపుడు
మీరు ఏ కోరికా లేకుండా దండం పెట్టుకున్నారనుకోండి, అది ఒక కర్మ. ఆ కర్మ వల్ల
మీకు చిత్తశుద్ధి కలుగుతుంది కాబట్టి నిష్కామ కర్మ యోగం వల్ల చిత్తశుద్ధి
కలుగును. కర్మ యొక్క ఉపకారం అంతే. చిత్తం clean చేసుకునేందుకు ఉపయోగ
పడుతుంది తప్ప, ఆత్మ వస్తువును దొరికించుకోవాలి అంటే దాని కోసం కర్మ
వల్ల ఉపయోగం ఏమీ లేదు. కేవలం జ్ఞానము మాత్రమే ఉపయోగానికి వస్తుంది
అది విషయం. ఇది ఈ శ్లోకంలో మీకు స్పష్టం అవుతుంది

→ చిత్తస్య, శుద్ధయే, కర్మ, న, తు, వస్తూపలబ్ధయే, వస్తుసిద్ధిః,
విచారేణ, న, కించిత్, కర్మ కోటిభిః

→ కర్మ = కర్మ, చిత్తస్య = చిత్తము యొక్క, శుద్ధయే = శుద్ధి కొరకు
ఉపయోగపడును. కర్మ చిత్తం యొక్క శుద్ధి కొరకు ఉపయోగపడుతుంది
తు = కానీ, వస్తూపలబ్ధయే = ఆత్మ వస్తువును దొరికించుకొనుట కొరకు
న = ఉపయోగపడదు, ఆత్మ తత్వాన్ని తెలుసుకోవాలనుకుంటే, ఉపలబ్ధి అంటే
తెలుసుకొనుట, దొరకటం అంటే తెలిస్తే దొరకటమే. కాబట్టి ఆ విధముగా ఆత్మ
తత్వమును తెలియుటకు కర్మ ఏమీ ఉపయోగపడదు. వస్తువు అంటే ఏమిటో
తెలుసునా పాత్ర, ఇటువంటి కావు, ఏది సత్యమో దానికి వస్తువు అని పేరు
అది ఏమిటో స్వరూపం, ఆత్మ స్వరూపమే వస్తువు. ఏది యదార్థముగా
ఉన్నదో అదియే వస్తువు. ఆ వస్తువు ఏమిటి? ఆత్మ స్వరూపమే. కాబట్టి
వస్తుసిద్ధి లభించాలి అంటే (ఆత్మ స్వరూపం మనకు దొరకాలి అంటే)
మీరు కర్మ చేస్తే ఏమవుతుంది? విచారం చేయవలెను. విచారం అంటే ఇప్పుడు
మనం చేస్తున్నదే విచారం, దాన్ని పరిశీలించాలి. కర్మ చేస్తుంటే విచారం
చేయటం కుదరదు. విచారం చేయటం ద్వారా వస్తువు మీకు లభిస్తుంది

→ వస్తుసిద్ధిర్విచారేణ, కాబట్టి, కర్మలు కోటి కర్మలు చేసినా మీకు వస్తుసిద్ధి
లభించదు. Eg:- రాణిగారి Necklace కోసం 10 సంవత్సరాలు వెతికినా అది
దొరకదు. కాబట్టి ఆత్మ స్వరూప విచారం ద్వారా మీరు ఆత్మ స్వరూపాన్ని
పొందగలుగుతారు దాని కొరకే కర్మలని చేసుకుంటూపోతే అది తేలేదేమీ
లేదు.

→ వస్తు సిద్ధి: = ఆత్మ యొక్క యదార్థ స్వరూపము సిద్ధించుట,
విచారేణ = విచారం చే సంభవమగును. కనుక మీరు విచారం చేసి
ఆత్మ స్వరూపాన్ని తెలుసుకోనవలెను. కర్మకోటిభి: = కోటి కర్మలతో నైననూ,
కించిత్ = ఏమియూ, న = లేదు. కర్మలు అలా చేసుకుంటూ పోతే
మీకు కర్మ చేసినప్పుడల్లా పుణ్యం లభిస్తుంది. పుణ్యంతో పాటు కొద్దిగా
పాపం కూడా వస్తుంది. కేవల పుణ్యం ఉండదు. కొద్ది పాపం కూడా దాంట్లో
ఉంటుంది. ఆపుణ్య ఫలాన్ని మీరు కొద్దిసేపు అనుభవిస్తారు. కాబట్టి ఎంతగా
చిన్నప్పటినుంచి ఈ కర్మలు చేస్తున్నాం, ఇవేమన్నా ఓ కొలిక్కి వచ్చాయా
కర్మలు. suppose మీరు ఏదైనా shop పెట్టుకున్నారనుకోండి, ఆ shop లో మీరు క్రయ
విక్రయములు చేస్తుంటారు. అది ఎప్పటికైనా ఒక కొలిక్కి వస్తుందా? చాలు
బాబోయ్ భగవంతుడా అని ఒక దండం పెట్టి, ఆ shop ఎవరికో ఇచ్చి
మీరు పోయి ఆత్మ విచారం చేసుకుంటే అలాగ పూర్తవ్వాలి తప్ప దాంట్లో
పడి ఉన్నంతసేపూ అది అలాగే ఉంటుంది.

→ కాబట్టి మీరు కోట్లాది కర్మలు చేసినా, మీ ఆత్మ స్వరూపానికి సంబంధించి
ఏ ప్రయోజనం ఉండదు

→ కర్మ = కర్మ, చిత్తస్య = చిత్తము యొక్క, శుద్ధయే = శుద్ధి కొరకు
ఉపకరించును, తు = కానీ, వస్తూపలబ్ధయే = ఆత్మ స్వరూపమును
(వస్తువంటే ఆత్మ స్వరూపం), ఉపలబ్ధయే = తెలియుట కొరకు, న =
పనికి రాదు. ఏమిటంటే కర్మ. కర్మ ఆత్మ స్వరూపాన్ని తెలియుటకు పనికిరాదు

→ మరి ఆత్మ స్వరూపం ఎలా తెలుస్తుంది?
వస్తు సిద్ధి: = ఆత్మ స్వరూపం యొక్క సిద్ధి, విచారేణ = విచారము చే
తెలియును. (కలుగును). కర్మకోటిభి: = కోట్లాది కర్మల చేతనైననూ,
కించిత్ = ఏ కొంచమైననూ, వస్తు సిద్ధి: = న = ఉండదు.

→ దీనికి ఒక దృష్టాంతం చెప్తున్నారు. విచారం చేసి మీరు
తెలుసుకొని, భయం నుండి విముక్తులు కావాలి అని నేను చెప్పాను కదా
అదే దృష్టాంతం.

సమ్యగ్విచారతస్సిద్ధా రజ్జుతత్త్వావధారణా ।
భ్రాంత్యోదిత మహా సర్ప భయ దుఃఖ వినాశినీ ॥ 12 ॥

→ ఇక్కడ చెప్తున్నది very simple. వీళ్ళు, నడిచి వెళుతున్నారు వెళుతుంటే పాము అని భ్రమ పడ్డారు. భ్రాంతి.
→ ఈ పాము అనే దృష్టాంతాన్ని మీరు జాగ్రత్తగా అర్థం చేసుకోవాలి ఎందుకంటే మీకు ఎవడో కనపడతాడు. వాడు మనకి అపకారం చేస్తాడేమో అని అనిపిస్తుంది. అదే పామంటే. అత్తగారికి కోడలు, కోడలికి అత్తగారు, మామ గారికి అల్లుడు. అదే పాము. వైరం ఉంటే పాము. అది పాము అంటే అర్థం. మీరు దేనిని చూసి భయపడతారో దానికి సర్పము అని పేరు. మన జీవితం నిండా సర్పములే. ఈ సర్పములు ఏవీ యదార్థమైన సర్పములు కావు. అన్నీ భ్రాంతితో పుట్టిన సర్పములే. కాబట్టి రజ్జుసర్ప దృష్టాంతము చాలా విలువైనది
→ సంయగ్, విచారతః, సిద్ధా, రజ్జుతత్త్వావధారణా, భ్రాంత్యా, ఉదిత మహాసర్ప భయ దుఃఖ వినాశినీ,
→ రజ్జుతత్త్వావధారణా = త్రాడే సత్యము అనే నిశ్చయము, సంయక్ = చక్కగా, విచారతః = విచారము చేయుట వలన, సిద్ధా = సిద్ధించినది.
→ మీరు చెప్పగా దృష్టాంతం ముగ్గురు వెళుతున్నారనీ, ఈ ముగ్గురిలో ఒకడు చక్కగా విచారం చేశాడు. ఏమని ఇది పామంటున్నారు, ఎక్కడ ఎప్పుడు త్రాడు ని చూసినా పాములాగే కనపడుతుంది. ఎందుకో తెలుసునా? మన హృదయంలో భయం ఉన్నది, ఆ భయం ఆ రకంగా బయట పడుతుంది. కాబట్టి వాడు మనకేమైనా అపకారం చేస్తాడేమో అని భయపడ్డారనుకోండి, ఆ భయం మీ హృదయంలో ఉన్న భయమే ఆ రకంగా ప్రకటం అయినది.
→ మీకు ఎవడు అపకారం చేయగలుగుతాడు? మీరు పూర్ణబ్రహ్మ స్వరూపులు
మీకు " " " . చేయుమనండి చూద్దాం.
దేహానికి అపకారం చేసేం చేయని- నేను దేహము కానే కాదు. కాబట్టి

ఎవడో మీకు అపకారం చేస్తాడనుకుంటే అదే భయం. అదే సర్పం.
కాబట్టి ఈ సర్పము అనే భయము వలన, మనం భయం పడితే
కుర్రో ఆ భయం ని పోగొట్టేది, ఇది రజ్జువు, ఇది త్రాడు అనే నిశ్చయం
ఆ నిశ్చయం ఎలా వస్తుంది? చక్కని విచారం చేయుట వలన మీకు
లభించును. ఇప్పుడు మగ్గురులో చూడు ఏం చేసాడు? లాఠీ అని ఒకడు
మంత్రం అని ఇంకొకడు. అది చూడు లౌకిక దృష్టి, ఇంకొకడు మత పరమైన
దృష్టి ఈ రెండు దృష్టులు సరైనవి కావు అలా పక్కన పెట్టండి, అసలు
అక్కడ ఉన్నదేదో నన్ను చూడనివ్వండి. దాని పేరు విచారం. Battery light
వేసి చూస్తే అది పాము కాదు అని తెలిసిపోతుంది. వెంటనే ఆ భయం అంతా
కూడా తొలగిపోతుంది. కాబట్టి విచారం ఎక్కువ విలువ అట్టిది.
మీరు విచారంను చేయాల్సి ఉంటుంది. జీవితంలో.

→ మీ స్వరూపం మీకు తెలియాలంటే మీరు చక్కగా విచారంను
చేయవలెను. ఆత్మ విచారం ను చేయవలెను. ఆత్మ విచారము అంటే
"శ్రవణం, మనన, నిధి ధ్యాసనములు" శ్రవణం; తరువాత మళ్ళీ ఇంకోసారి
ఆ శ్లోకాల్ని చూసుకొని నెమరు వేసుకొనుట, లేదా ఇటువంటి విషయములను
బోధించే ఇతర గ్రంథములను పఠించుట. అది మననం. తరువాత చివర
ధ్యానం మనం చేస్తాం చూసారా, అది నిధి ధ్యాసనము. ఈ రకంగా విచారం
చేసి మీరు యదార్థ స్వరూపాన్ని పట్టుకుంటే, మీ భయాలన్నీ కూడా
పటాపంచలయిపోతాయి.

→ జనాలకి అన్నీ భయాలే. శని అంటే భయం శని అంటే ఏమిటో తెలుసునా?
శని అంటే సూర్యుని చుట్టూ మెల్లగా తిరిగే గ్రహము అని అర్థం. శీఘ్రంగా శీఘ్రం
గా తిరిగే గ్రహం మంచిదా మెల్లగా తిరిగే గ్రహం మంచిదా? కాబట్టి అది ఒక
భ్రమ అంతే. మనకి హాని చేసేది ఏమీ ఉండదండి. ఊరికే భ్రమ అలాగ. ఆ
భ్రమకే సర్పం అని పేరు

→ రజ్జు తత్త్వావధారణా = త్రాడు అనే సత్యం యొక్క నిశ్చయము,
సమ్యక్ = చక్కగా, విచారతః: విచారించుట వలన, విచారము చేయుట
వలన, సిద్ధ = సిద్ధించినది. అది సిద్ధించే ఏమిటు ఉపకారం! అంటే

భ్రాంత్యా = (భ్రాంతి చే, ఉదిత మహాసర్ప భయ దుఃఖ వినాశిని =
ఉదిత = పుట్టిన, మహా = పెద్ద, సర్ప = సర్పము వలన, భయ =
భయము యొక్క, దుఃఖ = దుఃఖమును, వినాశిని = పోగొట్టునది
→ పెద్ద త్రాడు చూసి వాడు పెద్ద పాము అనుకుంటాడు. పైగా ఈ పాముకి రెండు
తలలు ఉన్నాయండోయ్ అంటాడు. అది త్రాడు.
Eg: కోర్టులో case వేస్తాడు. ఆ case నెగ్గుతుందో, ఓడుతుందో అని వాడు
బ్రతికి ఉన్నంత కాలం భయపడుతూనే ఉంటాడు. ఆ case నెగ్గేది లేదు
ఓడేది లేదు. నెగ్గితే కలిగే లాభం లేదు, ఓడితే పోయే నష్టం లేదు. వాడికి
భయపడటమే మిగులుతుంది. జనులు అలా భయపడుతూ బ్రతుకుతారు
కాబట్టి ఈ విచారం చేసినట్లయితే ముందు ఈ అర్థం లేని భయాలు
అన్నీ కూడా దూరంగా పోతాయి. విచారం చేస్తూ ఉంటే అవి భయాలు పోతాయి
→ Q & A: ① రమణులు భక్తుని ప్రశ్న
→ ఈ దేహము మట్టి ముద్ద వంటిది, జడము. నేను అనే బుద్ధి, బుద్ధి
అంటే sence, అనుభవం. మీ అందరికీ నేను అనే అనుభవం ఉందా లేదా? ఉంది
ఈ నేను అనే అనుభవం దేహానికి ఉందా, నాకు ఉందా? దేహానికి లేదు. దేహానికి
ఏమీ ఉండదు, నేను అనే అనుభవం అది ఆత్మ రూపం. దీనిని బట్టి ఒక
విషయం స్పష్టమైనది. అదేమంటే నా దేహము నేను కాను.
→ గాఢ నిద్ర పొందుతున్నారు మీరు, గాఢనిద్రలో ఉన్నపుడు మీరు ఆత్మ
స్వరూపంతో నిలిచి ఉన్నారు తప్ప, దేహం అనేది గాఢనిద్రలో లేనే లేదు.
కాబట్టి మీరు ఏం చేయాల్సి ఉంటుందంటే, మీరు Meditation చేయాల్సి
ఉంటుంది, నేను ఎవరు? అనే Meditation. ఆ విధంగా నేను ఎవరు అని
మీరు ఆత్మ స్వరూపం గురించి చక్కటి ధ్యానం చేసి ఆ స్వరూపం నందు నిలిచి
ఉన్నట్లయితే అప్పుడు మీరు, ఆ పరమాత్మయే నా యొక్క స్వరూపము
Eg: లడ్డు - రుచి, అనుభవం - అన్నీ మీలోనే మీకు అనుభవానికి
వస్తాయి. లడ్డూ ఊరికే నిమిత్తం మాత్రమే. రుచి అనుభవం మీ స్వరూపంలోనే
ఉంటుంది. అదే రకంగా లడ్డు ఎలాగో దేవుడు కూడా అలాగే. ఆ
దేవుడు కరుణామయుడు, అనుగ్రహం - ఇవన్నీ మన లోపల అనుభవానికి
వస్తుంది. ఆ పరమాత్మ తత్వము నేనే అనే నిజ్జంతో తెలుసుకోవటం అది చాలా

ఇప్పుడు ఆ విధంగా ఆత్మ స్వరూపాన్ని ఎవరు తెలుసుకుంటాడో వాడు
ఆ అరుణాచలం శివుని కంటే వేరు కాదు

② → మీరు Hyd లో ఉన్నారు. Delhi లో ఎవరో మీ ఇంటి పేరు వారు పోయారు
అదేదో మైల, తరువాత అశౌచం అని పేరుతోటి మీరు పూజ ఇత్యాదులు
మానేయాల్సిన అవసరం లేదు. మీకు ఆ అశౌచ భావన ఉన్నట్లయితే
ఒక స్నానం చేసేసి సరిపెట్టేయవచ్చు దాన్ని. మీ పూజ మీరు చేసుకోవచ్చు
Suppose గృహంలో నే వ్యక్తి మరణిస్తే పూజ కుదరదు. శ్రాద్ధాదికార్యాలు
చేస్తాము కాబట్టి పూజ చేయటం ఎలాగో కుదరదు. 3,5,11 రోజులు
కట్టి పెడతారు.

① → వేదాంత సాధకులు, కర్మ యోగులు నిత్య నైమిత్తిక కర్మలను వర్ణాశ్రమ
ధర్మాలను అనుసరించి చేయవలెను లేక దేశకాల మాన అనుగుణంగా చేయవచ్చు

→ Cast system is not important so వర్ణ ధర్మంలను పక్కన పెట్టండి
ఆశ్రమ ధర్మములను అనుసరించాల్సి ఉంటుంది.

Eg: మీరు గృహస్థు అయితే ఆశ్రమ ధర్మాలను అనుసరించి కర్మను చేయాల్సి
ఉంటుంది. గృహస్థాశ్రమ ధర్మాలకి విరుద్ధంగా చేయకూడదు
ముఖ్యంగా గృహస్థాశ్రమ ధర్మము అతిథి పూజ. కుటుంబంలో సభ్యులకు
కావలసిన సేవ అందించుట, అది ఎప్పుడూ జరగాలి. దాన్ని పక్కన పెట్టటానికి
వీలు లేదు.

→ కర్మల యందు వికల్పం ఉంటుంది. విస్తారంగా లేదా కొంత చేయవచ్చు

అర్థస్య నిశ్చయో దృష్టో విచారేణ హితోక్తితః ।
న స్నానేన న దానేన ప్రాణాయామశతేన వా ॥ 13 ॥

→ ఈ వివేకచూడామణి శ్లోకాలు మనకి అద్దంలా చూపిస్తున్నట్లుగా ఉంటాయి..
కొనేటప్పుడు అద్దం కొరకు కొన్నారు. frame అది తరువాత ప్రతి దినం అద్దంలో
ముఖం చూసేది, అద్దం కొరకు కాదు, మన ముఖం కొరకు.

→ఇదేవిధంగా మనం ఏ పాఠం చదువుకోవాలి, ఎవరి దగ్గర చదువుకోవాలి అని నిశ్చయం చేసేముందు కొంచెం ఆలోచించి నిశ్చయం చేయాలి. ఒక్కసారి అది నిశ్చయం అయిన తరువాత ప్రతిక్షణం మన జీవితంలో అద్దం చూసుకున్నట్లే. మన జీవన శైలి ఎలా ఉన్నది? మనం ఆలోచించే తీరు ఎలా ఉన్నది?

→ఆలోచించే తీరు తెన్నుల గురించే చర్చ అంతా కూడా. మొత్తం వివేక చూడామణి అంతా అలానే ఉంటుంది. మరి బాహ్యంలో రాళ్ళు, బొట్లు, జుట్లు అని వాటి చర్చ ఇక్కడ ఉండదు. Eg: దేవాలయంలో అవన్నీ ఉంటాయి.

→ఇక్కడ బాహ్యం విషయం ఏమీ ఉండదు. అంతరం నీదు మరి ఆలోచించే పద్ధతి ఎలా ఉంది? మీరున్నారు కాస్త తెలివి తేటలతో ఆలోచిస్తున్నారో లేదా మూర్ఖంగా ఆలోచిస్తున్నారా? అనే దాన్ని బట్టి ఉంటుంది (శ్లోకం)

→శంకరులు చాలా General సూత్రాన్ని ఒక దాన్ని మనకి చెప్తున్నారు. జీవితంలో మనం అన్వయించుకోదగిన, ఒకానొక సామాన్యమైన సూత్రాన్ని, అంటే జీవితంలో అన్ని పరిస్థితులకు అన్వయించే సూత్రాన్ని చెప్తున్నారు. అదేమిటంటే

→ఒక వస్తువు లేదా ఒక విషయం, ఇది ఏమిటి? దీని బాగోగులు ఏమిటి? అని తెలియాలంటే మనం ఏం చేయాల్సి ఉంటుంది? రెండు ఉపాయాలు చెప్పారు

① విచారము ② హితోక్తి

→విచారము అంటే దాన్ని పరిశీలించుట. కూర్చుని విచారించటం కాదండోయ్. విచారం అంటే పరిశీలించుట, పరిశోధించుట. బాగా దాన్ని Examin చేయుట దాన్ని విచారం అంటారు. మరి బాగా Examin చేసి చూసుకోవాలి. చూస్తే దాని మంచి చెడు మనకు తెలుస్తుంది. Eg: బంగారం testing

→ఒకవేళ పరిశీలన సరిపడా పోవచ్చును, లేదా మనం పరిశీలించే అవకాశం లేదు అప్పుడు హితోక్తి. పెద్దల యొక్క సలహా తీసుకోవాలి. పెద్దలంటే వయసులో పెద్దలు కాదు. మన యొక్క క్షేమమును కోరి, మనకి చక్కని సలహాలు ఇవ్వగలిగిన వ్యక్తి యొక్క మాటను మనం ప్రమాణంగా స్వీకరించవచ్చును. ఈ రెండు పద్ధతుల ద్వారా మనం ఒక విషయం ను తెలుసుకునే ప్రయత్నం చేయాలి తప్ప, దాని గురించి ఒక గుడ్డి నమ్మకమును పెట్టుకొనుట, అలాంటి దానివల్ల ఉపయోగం ఉండదు విషయం నీ ముందు పరిశీలన చేయి. ఏం బాగుంటుందో నీవు తెలివి తేటలు

ఇవ్వలేదా? ఇచ్చారు కదా, ఉపయోగించాం. ఉపయోగిస్తుంటే అది సూక్ష్మంగా తయారవుతుంది కత్తికి వాడితే పదును బాగుంటుంది. లేకుంటే తుప్పు పట్టుతుంది. జనాల బుద్ధికి తుప్పు పట్టేసి ఉంటుంది అలా కాకూడదు చక్కగా మనం పరిశీలించి, పరిశోధించి, విషయాన్ని గ్రహించటం

→ ఒకప్పుడు మీరు ఉన్న తెలివితేటలు సరిపడకపోతే, పెద్దలు విజ్ఞానము కలిగినవారు, మీయందు ప్రేమ కలిగి మీకు హితమును చెప్పేవారు వారి మాటను మీరు పట్టుకొని ఆ విషయం తెలుసుకొనవచ్చును.

→ అర్థస్య = ఒకానొక విషయము యొక్క, నిశ్చయః = బాగోగులు తెలియుట, విచారేణ = విచారము చే, హితోక్తితః = పెద్దల మంచి మాట వలన, దృష్టః = అనుభవము లో ఉన్నది. మన అనుభవం ఇలా ఉన్నది.

→ విద్వన్ ఒక విషయం యొక్క బాగోగులు మనం తెలుసుకోవాలంటే, నిశ్చయం చేసుకొని అబాగోగులను మనం తెలుసుకోవాలంటే మన అనుభవం ఎలా ఉన్నది? 1) మనం విచారం చేయుట. — చేస్తే తెలుస్తుంది అది మన అనుభవం అలాగే లేదా పెద్దల యొక్క హిత వచనమును, మంచి వచనమును మనము విని, వారికి చెప్పి, విని తెలుసుకొనుట.

→ హిత వచనం వలను కూడా మీరు ఒక విషయము యొక్క స్వరూపం బాగా తెలియగలుగుతారు.

→ స్నానేన = స్నానము చే, న = కాదు.

→ ఇప్పుడు ఒక వస్తువు గురించి తెలుసుకోవాలనుకుంటే, మీరు స్నానం చేసి మడి బట్ట కట్టుకొని వస్తే తెలుస్తుందా?

→ దానేన = దానము చే, న = కాదు.

→ విద్వన్ ఒక విషయం గురించి తెలుసుకోవాలంటే మీరు విచారం చేయాలి గాని నేను ఆ దేవాలయానికి దానం చేస్తాను. దాని వలన నాకు తెలిసిపోతుంది. అలా తెలుస్తుందా? తెలియదు. అంటే లోకంలో ఇలాంటి పిచ్చి వేరాలు కొన్ని ఉంటాయి మనం, లేదా ఇది అలా చేస్తుంటే మనకి బాగా తెలుస్తుంది. ఏమి తెలియదు, లేకుంటే ఏదో దేవాలయానికో, తీర్థ క్షేత్రానికో వెళ్లి అక్కడ పాపాలకో ఏదో

శిర్షు పెట్టి వస్తే, మనకి అంత తెలిసిపోతుంది. తెలియదు.
→ న = లేదా, ప్రాణాయామ శతేన = వంద ప్రాణాయామములు చేయుట చేత కూడా, న = కాదు.
→ దీని అభిప్రాయం ఏమంటే, ఆత్మ తత్త్వమును తెలియలేరు. కొంత మంది లేదా, ముక్కు, పూజలు, కర్మలు ఇవి చేస్తుంటారు. (స్నానం అంటే అది.) దాని వలన ఆత్మ స్వరూపం తెలియునా? తెలియదు. ఇంకొంతమంది దానాలు, ధర్మాలు, తీర్థయాత్రలు, వ్రతాలు అవి చేస్తుంటారు. వాటి వలన ఆత్మ తత్త్వం తెలియునా! తెలియదు. ఇంకో Grop ఉన్నారు. వీళ్ళు ముక్కు మూసి నిముషము నిటారుగా పెట్టి ప్రాణాయామాలు చేస్తారు. మరి వాటివల్లైన ఆత్మతత్త్వం తెలుస్తుందా? తెలియదు
→ చూడండి ఈ మాటలు వినడానికి మీకు నచ్చుబాటు కాకపోవచ్చు. మీరు తెలిసి ఉన్నదాన్ని సమర్థించటం కాదు పాఠం అంటే. మీరు openmind తో వినగలర, వినలేరా అది చూసుకోండి మీరు. మీరు ఏవేవో భావాలు పెట్టుకొని ఈ పాఠానికి వస్తే పెంట్లో ఉండేవి నమ్మలు. ఇక్కడ ఆయన ఎంత కరువుగ చెప్తున్నారో చూసారా? ఆత్మ తత్త్వమును పరిశీలించి, పరిశోధిస్తే తెలుస్తుంది. ఏమంటే తెలిసున్న మహాత్ములు ప్రేమతో చెప్తున్నప్పుడు తెలుసుకుంటే తెలుస్తుంది అంతే దాని నమ్మ, నీరు, ముక్కు, లేదా, వాటికి, తీర్థయాత్రలకి, పూజలకి, ప్రాణాయామాలకి తెలిసేది ఏమి లేదు. కొట్టి పారేసారు మొత్తం అంతా కూడా
→ ఇప్పుడు దీన్నిబట్టి మీకు ఏం తెలిసింది! స్నాన పానాదులు, దాన ధర్మాలు, ప్రాణాయామ ప్రత్యాహారాలు, జ్ఞానం చేసే పని అనేది చేయలేవు అని స్పష్టంగా తెలియలేదా!
→ ఇవన్నీ వాటిని అన్నింటికి లేదు అన్నట్టు! కేవలం జ్ఞానము యొక్క మహిమ చెప్తున్నట్టు! జ్ఞానం యొక్క మహిమను చెప్తున్నట్టు. దీనికే నహి నింద న్యాయము అంటారు
Eg: BSc పరీక్ష ఉత్తీర్ణతకి ఏం వస్తే. MSc చదువుకొని ఉద్యోగం చేస్తేనే. అంటే BSc చదువుకున్నందుకు పనికి రానిది అని అర్థమా? కాదంటే MSc అయ్యాక చదువు దగ్గరిది అని అర్థమా!

→ శుకరాచార్యులు స్నానాన్ని, ప్రాణాయామాన్ని, దానాన్ని అయిన నిందించుట లేదు. మీరు ప్రాణాయామం చేయుట మంచిది. కానీ ఆత్మ తత్వమును తెలియుటకు, మీ స్వరూపంని మీరు తెలియుటకు ఇవి పనికిరావు. దీనికి ఉపయోగించే పరికరము దానికే ఉపయోగిస్తుంది. ఆత్మ తత్వము తెలియాలంటే ఏం చేయాలి మీరు పరిశీలన చేయాల్సి ఉంటుంది జ్ఞానం. ఆ జ్ఞానం ఎలా లభిస్తుంది? విచారం చేయాల్సి ఉంటుంది. విచారం చేస్తే జ్ఞానం లభిస్తుంది తరువాత దానికి హితోక్తిని తోడు చేసుకోవాలి అదే హితోక్తి. ప్రియోక్తి కాదు. చెవులకు ఇంపుగా ఉండే మాట మనకు మంచిని చేయదు. మనకు మంచిని చేసే మాట చెవులకు ఇంపుగా ఉండదు

→ Eg: రోజూ మనం చక్కగా Dinner party చేసుకుందాం అంటే వినడానికి చాలా ఇంపుగా ఉంటుంది కానీ అది ఆరోగ్యానికి చాలా చెడ్డది. అప్పుడప్పుడు ఉపవాసం చేయండి అంటే, వినటానికి రాయి పట్టినట్టు ఉంటుంది. కానీ ఆరోగ్యానికి చాలా మంచిది. కాబట్టి హితోక్తి, ప్రియోక్తి కాదు

→ అర్థస్య = ఒక విషయం యొక్క, నిశ్చయః = తత్వ నిశ్చయము విచారేణ = విచారము చే, హితోక్తితః = హిత వచనము వలన, దృష్టః = అను భావముతో ఉన్నది అలా ఉండి మన అనుభవం అనుభవాన్ని జాగ్రత్తగా పరిశీలించి చెప్పిన మాట.

→ స్నానేన = స్నానము చే అనగా యజ్ఞ లేద చే, న = కాదు. దానేన = దానము చే, న = కాదు; చూడండి మీరు వద్దనా దానం చేయ దలచుకుంటే Quite చేసేయాలి. Eg: మీరు పరీక్ష రాయడానికి వెళ్లే ముందు చక్కగా స్నానం చేసి పరీక్ష రాయటానికి వెళితే pass అవుతారా? కానీ సందర్భం అదే

→ ప్రాణాయామ శతేన వా = వంద ప్రాణాయామముల చేత కైననూ, న = కాదు.

→ ఈ శ్లోకంలో మనం నేర్చుకున్న దానికి, ఇక్కడ ఒక ప్రశ్నకి Apply చేద్దాం

→ పుట్టుకతో నిర్ణయించబడుతుందా? అన్నను. ఆయుర్దాయం. Eg: వంద, కొబ్బరి చెట్టు మనిషికి best posible 100 years. ఆయుర్దాయం పెంచటం కోసం ముందు జాగ్రత్తలు తీసుకొని ఏమి తిను, (బతికి ఉన్నంతకాలం ఆరోగ్యంగా ఉండటానికోసం. ఉన్న కాలాన్ని సద్వినియోగం చేసి, ఆత్మ తత్వ విచారం చేసి కృతార్థులు కావటం కోసం

→ ప్రతి దినము రోజు ఆరోగ్యంగా, ఉత్సాహంగా, ఉల్లాసంగా బ్రతకాలి. మంచి పనులు చేయుటం కోసం, పది మందికి ఉపకారం చేయుటం కోసం. బ్రతికితే ఆ బ్రతకాలి. అందుకోసం ఆరోగ్యాన్ని జాగ్రత్తగా కాపాడుకోవటం

→ గుణం అనే మాటకి అర్థం: ప్రాణులు చేసిన గుణం అన్నట్టు అనేది ఎక్కడ లేదు. మరి ఆత్మ విచారం చేసి విషయం నిశ్చయించుకోవాలి. అంతేగాని అన్య వ్యసనములతో మరి ఉండరాదు.

అధికారి నిరూపణము (14 to 17)

అధికారిణమాశాస్తే ఫలసిద్ధిర్విశేషతః ।
ఉపాయా దేశకాలాద్యాః సంత్యస్మిన్ సహకారిణః ॥ 14 ॥

→ అధికారిణం, ఆశాస్తే, ఫలసిద్ధిః, విశేషతః, ఉపాయాః, దేశకాలాద్యాః, సంతి, అస్మిన్, సహకారిణః

→ ఇప్పుడు మన ముందున్న లక్ష్యం ఏమనగా, అర్థస్య నిశ్చయః = పై శ్లోకంలో చెప్పారు. ఆత్మ స్వరూపము మనం క్లియర్‌గా, స్పష్టంగా తెలుసుకొనుట. నా స్వరూపమేమి? సరిగా తెలుసుకొనుట. అది పాఠం OK?

→ నేను అనగా ఏమి? నేను ఎవరు?, నా స్వరూపమేమి? దీని మీద విచారం. ఈ విచారమునకు ఫలం ఏమిటి? తన స్వరూపము తాను తెలుసుకొనుట దానికి simple word ఆత్మ జ్ఞానము, మోక్షం. దాని వల్ల. అంటే సంసార బంధం నుంచి విముక్తి. శోక, మోహం మొదలైన వాటి నుంచి ఇప్పుడే, ఇక్కడ విముక్తి. ఇది దీని ప్రయోజనం.

→ ఇది ఒక రకంగా శరీరానికి అనారోగ్యం వస్తే Hospital కి వెళ్ళినట్టుగా, మనస్సుకి పట్టిన అనారోగ్యాన్ని నయం చేసుకోవటానికి వేదం చూపించిన ఒక Hospital వంటిది మన స్వరూపాన్ని మనం తెలుసుకున్నందుకు. దీనికి ఎవరు యోగ్యుడు? అధికారి ఎవరు?

సంపాదించటం, భోగాలను అనుభవించటం. ఏదో ఒక మేరకు అవసరం
అవుతాయి, కానీ అదే సర్వస్వము అని అనుకున్నవాళ్ళు వాళ్ళకి ఒక పేరు
ఉంది లౌకికులు. లౌకికులు అంటే భవ్యనారులు అజ్ఞానులు అన్నారు.
అజ్ఞానులకే మరోపేరు లౌకికులు. వాళ్ళు ఎలా ఉంటారంటే ధనమును
సంపాదించుట, ఆ ధనంతో భోగాలను అనుభవించుట అంతే ఇదే
పనిగా పెట్టుకుంటారు.

→ ఈ లోకంలో చాలామంది జీవితంలో అనేక సమస్యలను ఎదుర్కొంటారు. ధనాన్ని
సంపాదించుట అంత తేలిక కాదు. దాంట్లో చాలా ఇబ్బందులు వస్తాయి
ఒకవేళ ఏదో సంపాదించబోతే ఉన్నది పోగొట్టుకునే chance ఉంది భోగములు
అంతే, మీరు భోగాల్ని అనుభవించటానికి ప్రయత్నం చేస్తే పరిస్థితులు
ప్రతికూలిస్తాయి, దాంతో మనకి ఏమనిపిస్తుందంటే ఏదో ఒక శక్తి ఈ జగత్తుని
అంతటినీ నడిపిస్తుంది. ఆ శక్తియే మన జీవితాలకి కూడా ప్రభావితం చేస్తుంది
కాబట్టి ఆ శక్తిని మనం కొంత సంతోష పెట్టినట్లయితే మనకి పరిస్థితులు
అనుకూలిస్తాయి. అని ఒక భావన. దీనికే మత భావన అని పేరు. ఆ శక్తికి
దేవుడు అని పేరు. ఆ దేవుడు ఇలాగ అలాగ అని ఎన్నోరకాలుగా చెప్పుకొని
పేర్లు మారుతాయి తప్ప Ideas సమానం. What is the idea? మేము
జీవితంలో భోగాలని, సుఖాలని కోరుకుంటున్నాము, దానికోసం మాకు ధనం
కావాలి, ధనమును సంపాదిస్తున్నాము. అర్థ, కామ. మరి ఇలా ఆటంకాలు
వస్తున్నాయి ఏమిటి? ఇలా ఆటంకాలు రాకుండా ఎంత ప్రయత్నం చేస్తే
దానికి తగ్గ ధనం అంత మనకి వచ్చేసి మనం భోగాలకోసం ప్రయత్నం చేస్తున్నపుడు
మన ప్రయత్నం అంతా సఫలం అయి ఆ భోగాలన్నీ మనకి లభించేస్తే ఎంత
బాగుంటుందో. అలా ఉండటం లేదు. ముందుకి, వెనక్కి ఇలా పోతుంది.
ఏమిటంటే అంటే ఆ పైన ఉన్న దేవుడు మనకి అనుకూలించాలి. ఎలా అనుకూలి-
-స్తాడు? మనం ఆయనని ఆరాధించినట్లయితే ఏదో ఒక రూపంలో, మనకి అనుకూలి-
-స్తాడు. దానికే ఈ Attitude కి ధర్మం అని పేరు.

→ ధర్మం = మూడవ పురుషార్థం - అంటే ఏమిటి? అర్థకామముల యాత్రను
సుగమమం చేయటంకొరకు ఈశ్వరారాధన. ఈశ్వరుణ్ని ఏదో పేరుతో ఆరాధించి
నట్లయితే మన అర్థకామ యాత్ర సుగమం అగును. అని ఒక భావన.